విశ్వసేన వాయిస్, దిన పత్రిక
లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల, నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నంబర్: 9440701703

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక : 06 బుధవారం 28 - 05 - 2025 ఎడిటర్ : ఎం రవీందర్ సెల్ : 9440701703 పేజీలు : 06 వెల : 04

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం



- 1947లో దేశాన్ని ముక్కలు చేసిన
- దగ్గరనుంచి పాక్‌ది ఉగ్రబాటే
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ

**విశ్వసేన వాయిస్, మే 27, గాంధీనగర్:** భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి

2

# ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

## - ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్



2

**విశ్వసేన వాయిస్, మే 27, న్యూఢిల్లీ:** ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించడానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వ్‌డు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య

# అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం

- నేరస్థులు ఎక్కడున్నా వదిలి పెట్టం
- ఆలస్యమైనా శిక్ష నుంచి తప్పించుకోలేరు
- నిజాయితీ రాజకీయాలే తెలుగుదేశం ఆస్తి
- మహానాడు వేదికగా ఘాటు హెచ్చరికచేసిన చంద్రబాబు






**విశ్వసేన వాయిస్, మే 27, కడప:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఏపీలో నేరస్తులకు చోటు లేదని, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామన్నారు. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం అని, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అవినీతి, అక్రమాలపై రాజీలేని పోరాటం చేశాం అని.. అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మూడు రోజుల పాటు మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ రాష్ట్ర దశ దిశా మార్చే కార్యక్రమాలు చేపడతాం. తండ్రి ఆస్తిలో బాలికలకు హక్కు దగ్గర నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకు మహిళలకు పెద్దపీట వేశాం. రాజకీయ పాఠశాలలో నేను కూడా నిత్య విద్యార్థినే. నేను ఒక సైనికుడిని, నిరంతరం పోరాటం చేస్తా. మీరు, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయ గలుగుతాం. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తుంది. ప్రతిపక్షంలో అవినీతిపై

2

# వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కన్నుమూత



2

**విశ్వసేన వాయిస్, మే 27, ఖమ్మం:** వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ గుండెపోటుతో మంగళవారం ఉదయం కన్నుమూశారు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురైన ఆయన.. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గతవారం ఖమ్మంలోని ఆయన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం ఏఐజీ ఆసుపత్రికి తరలించారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# అక్రమార్కులను కఠినంగా శిక్షిస్తాం

మొదటిపేజీ తరువాయి పోరాటం చేశాం. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏ పార్టీలో చూసినా టీడీపీ పార్టీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారు. కేంద్రంలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. దేశంలోనే అన్ని పార్టీలు మనల్ని చూసి బీసీలను గుర్తించేలా వచ్చారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. కడపలో జరుగుతున్న ఈ మహానాడు ఒక చరిత్రను తిరగరాస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. జల హారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడం కోసమే నదులు అనుసంధానం చేపట్టాం. హైటెక్ సిటీతో హైదరాబాదులో ఆనాడు నేను ఐటీని ప్రారంభించాను. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీకి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. విజన్ ఆంధ్రతో 2047లో తీసుకొస్తాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీడీపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై మనం చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా సంచలనం. వైసీపీ ప్రభుత్వంలో స్కామ్ లెక్కలు లెక్క పెడుతున్నాం. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదు. ఏపీలో నేరస్తులకు చోటు లేదు, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తాం. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు' అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్నినిలబెడుతున్నాం. ప్రజల్లో అలజడి పోయింది, అశాంతి పోయింది. కూటమి ప్రభుత్వంతో మనశ్శాంతి వచ్చింది. 64 లక్షల మందికి పెన్షన్లు పెంచాం. దీపం పథకంతో కోటి మందికి లబ్ధి చేకూర్చాం. అర్చకులు, ఇమాములు, మౌజన్‌లకు గౌరవ వేతనాలు పెంచాం. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచి పెట్టు-డులు తెస్తున్నాం. 76 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 10 లక్షల కోట్లు వారసత్వ అప్పు ఉంది. పాఠశాలలు ప్రారంభించే లోపు తల్లికి వందనం ఇస్తాం. రైతుకు న్యాయం చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం అని సీఎం చెప్పుకొచ్చారు.

# ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

మొదటిపేజీ తరువాయి ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరాటం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూనివర్సిటీ- స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి పరిస్థితి విషమించడంతో మదన్ లాల్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మదన్ లాల్ మరణంతో వైరా నియోజకవర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు నేతలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ- చేసి పరాజయం పొందారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం ఇంచార్జిగా ఉన్నారు.

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం

మొదటిపేజీ తరువాయి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోదీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్తాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్తాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# పేదలకు అండగా నిలిచింది తెలుగుదేశమే

- తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ టిడిపి
- భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదించిన లోకేశ్



**విశ్వసేన వాయిస్, మే 27, కడప:** పేదలకు కడుపు నిండా భోజనం పెట్టిన పార్టీ తెలుగుదేశం అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. కడపలో నిర్వహించిన మహానాడులో ఆయన మాట్లాడారు. తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ తెదేపా అని అన్నారు. మనకు ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్త కాదు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా. అవి 1. తెలుగుజాతి విశ్వఖ్యాతి, 2. యువగళం, 3. స్త్రీశక్తి, 4. పేదల సేవల్లో సోషల్ రీఇంజినీరింగ్, 5. అన్నదాతకు అండగా, 6. కార్యకర్తలే అధినేత. అన్ని రంగాల్లో మన తెలుగువారు ప్రపంచంలోనే ముందుండాలి. పని చేసేవారిని ప్రోత్సహిస్తాం. ఎత్తిన పసుపు జెండా దించకుండా కార్యకర్తలు పార్టీకి కాపలా కాశారు. అందుకు ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానని అన్నారు. . ఎన్టీఆర్.. పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది. తెలుగు వాళ్లు ఎక్కడ ఇబ్బంది పడినా స్పందించేది మన పార్టీనే. ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు ఎప్పటికప్పుడు నేతలు, కార్యకర్తలు కష్టపడాల్సిందే. ప్రణాళికలు సిద్ధం చేసి.. మహానాడులో చర్చించి నిర్ణయాలు తీసుకుందాం. తెలుగువారి ఆత్మగౌరవం పార్టీ సిద్ధాంతం అని లోకేశ్ తెలిపారు. పేదరికం లేని సమాజం టీడీపీ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో కూడా మార్పు రావాలని, మహానాడు వేదికగా మరో 40 సంవత్సరాలు పార్టీ నడపడానికి కావలసిన అంశాలపై చర్చించాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారు. గత ప్రభుత్వంలో అసెంబ్లీ సాక్షిగా తల్లులను అవమానించారు. సొంత తల్లి చెల్లిని మెడపెట్టి గెంటేశారు. అర్థమైందా రాజా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. టీడీపీకి ప్రతిపక్షం కొత్తకాదు.. అధికారం కొత్తకాదు' అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. భవిష్యత్తు కోసం ఆరు శాసనాలను ప్రతిపాదిస్తున్నా అని మంత్రి తెలిపారు.

## మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ కి యువత బానిసలు కాకండి

### డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపు



విశ్వసేన వాయిస్, మే 27, రఘునాధపాలెం: సమాజంలో రోజురోజుకు విపరీతంగా వాడకంలోకి వచ్చిన మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, మద్యపానం, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ కి యువత బానిసలు కాకూడదని, యువతను చైతన్యం చేసేందుకు"చెడు వ్యసనాలు వద్దు పోరాటాలే ముద్దు" నినాదంతో మే 30 నుండి డి.వై.ఎఫ్.ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నామని యువతి, యువకులు,ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని స్థానిక చిమ్మపూడి గ్రామం నందు డి.వై.ఎఫ్.ఐ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం యువ చైతన్య సైకిల్ యాత్ర కరపత్రాలను ఆవిష్కరించడం జరిగి ది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పాల్గొని మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో ప్రధానంగా వచ్చిన సమస్య యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని డ్రగ్స్ గంజాయి మద్యం మాదక ద్రవ్యాలు లాంటివి ముఖ్యంగా జిల్లాలో పట్నాల్లో గ్రామాల్లో కూడా డ్రగ్స్ గంజాయి విస్తరిస్తుందని ఇది మహమ్మారిగా మారి యువత,విద్యార్థులను బానిసలుగా మారుస్తుందని ఈ మత్తులో 17 సంవత్సరాల వయస్సు నుండి 40 సంవత్సరాల వయసున్న వారు ఎక్కువగా ఉన్నారని ఈ మాదక ద్రవ్యాలు వాడటం వలన అనేక శరీరక మానసిక ఆరోగ్య సమస్యలు వచ్చి చనిపోతు కుటుంబాలను విషాదంలో ము%శీ%చుతున్నారని ఆయన తెలిపారు. ఈ మాదక ద్రవ్యాల వల్ల యువత ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని యువత గంజాయి డ్రగ్స్ చెడు వ్యసనాలకి బానిస కావద్దని ఉద్దేశంతో యువతను చైతన్యవంతం చేయడం కోసమే ఈ యువ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని,ఈ యాత్ర ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం లో మే 30న ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ఈ సైకిల్ యాత్రలో యువతి, యువకుల,ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు దొంతు.గణేష్, జోనేబోయిన.నవీన్, గాడిచర్ల.కోటేష్, గోపి,షేక్.నఫీర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఇండ్ల రాజమ్మ కుటుంబానికి పొంగులేటి పదివేలు ఆర్థిక సహాయం

విశ్వసేన వాయిస్, మే 27, తిరుమలాయపాలెం: మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో మే 15వ తారీకున వడదెబ్బతో ఇండ్ల రాజమ్మ మరణించిన విషయం తెలిసినదే, మే ఒకటో తారీకు నుండి చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 10,000/-రూపాయలు స్వతగా అందజేస్తానని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ ముఖంగా ప్రకటించినారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి మరియు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి మృతి చెందిన ఇండ్ల రాజమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మృతి చెందిన కుటుంబానికి నగదుగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పోట్ల కిరణ్ కుమార్, తేజావత్ ఉప్పయ్య, రామానుజం, ఎల్లయ్య, రాజబాబు, రాములు, దడిదల రమేష్, పోట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల సెక్రెటరీ నిర్వాకం పేద విద్యార్థులకు శాపం

### పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, లక్ష్మణ్



విశ్వసేన వాయిస్, మే 27, ఖమ్మం: పేద విద్యార్థులకు ఉచిత వసతి, విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకుల విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తూ ఇంటర్ అడ్మిషన్స్ కళాశాలలను తొలగించడం, అదేవిధంగా గత 12 ఏండ్లుగా గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ఆదుకోవాలని నిర్లక్ష్యంగా తొలగించడం దుర్మార్గమని తక్షణమే గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్యను కొనసాగించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఈ గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారు. అలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. గురుకులాల్లో సెక్రటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. తక్షణమే గురుకుల సెక్రటరీ తొలగించాలని డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులున్నటువంటి ఉమ్మడి జిల్లాలో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఇంటర్ గురుకులాలను తొలగించడం దారుణమని మంత్రులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన12 ఎస్సీ గురుకులాల్లో విద్యను కొనసాగించాలని, తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను విదుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్?యు జిల్లా నాయకులు సందీప్, ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అను దినం - జనం వాయిస్
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# చౌడమ్మ జాతరలో ప్రత్యేక పూజలు చేసిన తుంబూరి దయాకర్ రెడ్డి



**విశ్వ సేన వాయిస్, మే 27, తిరుమలాయపాలెం:** మండలం కాకరవాయి గ్రామంలో మంగళవారం యాదవుల ఆరాధ్య దైవం చౌడమ్మ తల్లి జాతరలో పొంగులేటి కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జాతరలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చౌడమ్మ తల్లి జాతర ఎంతో భక్తిశ్రద్ధలతో చేయడం ఆనందదాయకమని ఆయన అన్నారు. యాదవులందరూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలని ఆ తల్లి దీవెనలతో ప్రజలు చల్లగా ఉండాలని ఆయన అమ్మవారి జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. తమరు దయాకర్ రెడ్డి రాక సందర్భంగా భక్తుల ఆనంద ఉత్సవాల కేరింతల మధ్య పండుగ కోలహలంగా సాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బోడ మంగిలాల్, కొప్పుల అశోక్,బుద్ధ కనకయ్య,గూడూరు ఉపేందర్,గుండాల ఎల్లయ్య, దామర్ల కృష్ణ,కొత్తపెల్లి కృష్ణ, పల్ల వెంకన్న, ఏనుగంటి కృష్ణ, వీరబోయిన ఉపేందర్, కొత్తపెల్లి మల్లయ్య, ధర్మపురి ముత్తయ్య, బండారి శ్రీను,గూడూరు ఉమ్మయ్య, దామర్ల సతీష్,సురిగి రాములు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి ఇవ్వాలి

## పి.వై.ఎల్ డిమాండ్

ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని నాటికి నిరుద్యోగ భృతి పై క్లారిటీ




**విశ్వసేన వాయిస్, మే 27, ఖమ్మం:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి, గత టి.ఆర్.ఎస్ ప్రభుత్వం వలే కాలయాపన చేస్తుందని పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు కె. ఎస్ ప్రదీప్, వి. అజయ్ లు విమర్శించారు. మంగళవారం విద్యానగర్లోని మార్క్స్ భవన్ లో పి.వై.ఎల్ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత బి.ఆర్.ఎస్ పదేళ్లయిన ఇవ్వలేదని, ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహించింది అన్నారు. ఆ ప్రభుత్వాన్ని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారిలో నడుస్తుందన్నారు. ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా, ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు. కనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని, ఇప్పటికే కాంగ్రెస్ పాలన రెండేళ్లు పూర్తి కావస్తుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని, జూన్ 2 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వమే కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, స్టడీ మెటీరియల్ ప్రభుత్వమే అందించాలని, లైబ్రరీలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్, ఎం. రవికుమార్, సహాయ కార్యదర్శులు ప్రతాప్, ఎన్. వి రాకేష్, సభ్యులు భరత్, బి. ఎస్ కృష్ణ, దేవ, నవీన్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# శవాలతో కూడా యుద్ధం చేస్తారా

**సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**




**విశ్వసేన వాయిస్, మే 27, ఖమ్మం:** మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, ఇతర తెలుగు రాష్ట్రాల నేతలు మే 21 నాడు జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెంది 6 రోజులైనా బంధువులకు వారి మృతదేహాలను అప్పగించక పోవడం కేంద్ర, రాష్ట్ర బీజేపీ, ఏపీ కూటమి ప్రభుత్వ ఫాసిస్టు దుర్మార్గానికి నిదర్శనమని, బీజేపీ, టీడీపీ సర్కార్లు చచ్చిన శవాలకు కూడా భయపడి, శవాలతో యుద్ధం చేస్తున్నాయని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు దుయ్యాబట్టారు. సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ ఇప్పటికైనా మృత దేహాలను బంధువులకు అప్పగించాలని, అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్బంధం, బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారి మృతదేహాలను అప్పగించడానికి 6 రోజులుగా అలస్యం చేయడములో ఆనవాళ్లు, సాక్ష్యాలను కనిపించకుండా చేసే కుట్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వాల, పోలీసుల ఈ దుర్మార్గ వైఖరి చూస్తే పట్టుకువచ్చి కాల్చి చంపినట్లు వచ్చే వార్తలను విశ్వసించేలా ఉందని ఆరోపించారు. మధ్య భారతంలో నరమేధం సృష్టిస్తున్నారని, సరిహద్దులలో చేసే యుద్ధం దండకారణ్యంలో చేస్తున్నారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానంలో భాగంగానే ఇది జరుగుతున్నదని అన్నారు. అక్కడ దొరికే 29 రకాల విలువైన ఖనిజాలా కోసం కార్పొరేట్ కంపెనీల లాభాల దాహం కోసం ఈ నరమేధం చేస్తూ, రక్త పిపాసులుగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా నరమేధం ఆపి, శాంతి చర్చలు జరపాలని, శవాలను బంధువులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని, నరమేధం ఆపాలని, ఎన్కౌంటర్ లపై, ఆదివాసుల మరణాలపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుడు గోకినేపల్లి వెంకటేశ్వరావు మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్యని, ఇతర రాజకీయ, ప్రజాసంఘాల నేతలను జియానపేట పోనియకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. అలానే జిల్లాలో, రాష్ట్రంలో పోడు భూములకు ఇంకా అన్నింటికీ పట్టాలు ఇవ్వలేదని, అలానే వారికి అన్ని రకాల రుణాలు, సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గండమళ్ళ రామయ్య, ఝాన్సీ, మలీదు నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.

# కన్నప్ప హార్డ్ డిస్క్ చోరీ

## అందులోనే ప్రభాస్ యాక్షన్ సీన్లు




**విశ్వసేన వాయిస్, మే 27,** మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న 'కన్నప్ప' సినిమాకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కన్నప్ప చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన దృశ్యాలు, డేటా ఉన్న హార్డ్ డ్రైవ్ మాయం అయినట్లు చిత్రబృందం తాజాగా వెల్లడించింది. దీనికి సంబంధించి ఇప్పటికే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై నిర్మాణ సంస్థ నమ్మక ద్రోహం కేసు కూడా నమోదు చేసింది. సినిమా ఎగ్జిక్యూటివ్ నిర్మాత రెడ్డి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే మిస్ అయిన హార్డ్ డిస్క్‌కి సంబంధించి కీలక సమాచారం బయటపడింది. ఈ హార్డ్ డిస్క్‌లో సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యాక్షన్ సీన్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ దాదాపు 30 నిమిషాల పాటు కనిపించనున్నారని మంచు విష్ణు ఇటీవల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని, ఆయన స్క్రీన్‌టైమ్ సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ముఖ్యంగా, మోహన్ బాబు, ప్రభాస్ మధ్య వచ్చే సన్నివేశాలు అత్యద్భుతంగా ఉంటాయని విష్ణు పేర్కొన్నారు. ప్రభాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో హార్డ్ డిస్క్ మాయం కావడంతో చిత్ర యూనిట్ తీవ్ర ఆందోళనలో ఉంది. హార్డ్ డిస్క్ బ్యాకప్ పెట్టుకున్న కూడా.. ఎవరైనా ఆన్‌లైన్‌లో లీక్ చేస్తే.. ఎలా అని చిత్రబృందం ఆందోళన పడుతుంది.

# ఛాంబర్ ద్వారానే టిక్కెట్ల పెంపు అభ్యర్థనలు

- నా సినిమా అయినా సరే..వ్యక్తిగతంగా రావద్దు
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు



**విశ్వసేన వాయిస్, మే 27, అమరావతి:** థియేటర్ల మూసివేత అంశంపై పెద్ద రగడ జరుగుతోంది. ఇప్పటికే ఈ అంశంపై పవన్ కళ్యాణ్ సీరియస్ గా స్పందించారు. దానిపై ఇప్పటికే అల్లు అరవింద్, దిల్ రాజు కూడా తమకు సంబంధం లేదని క్లారిటీఇచ్చుకున్నారు. పవన్ కళ్యాణ్ కే మద్దతు పలికారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ మరోసారి ఘాటుగా స్పందించారు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తాజాగా పవన్ కళ్యాణ్ తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కీలక విషయాలను చర్చించారు. అనంతరం పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు, వ్యాఖ్యలు చేశారు. ఇక నుంచి సినిమా టికెట్ల ధరల పెంపుకోసం వ్యక్తిగతం రావొద్దని తేల్చి చెప్పారు. 'నా సినిమా టికెట్ ధరల పెంపుకోసం అయినా సరే ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. ఇక నుంచి ఎవరూ వ్యక్తిగతంగా రావొద్దు. అలా వస్తేనే సినిమా ఇండస్ట్రీలో ఐక్యత పెరుగుతుంది. హరిహర వీరమల్లు సినిమాకు అయినా సరే నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలి. మండలి ద్వారానే వచ్చి అర్జీ పెట్టి సంప్రదింపులు జరపాలి. అంతే గానీ తనమన అనే బేధాలు పాటించొద్దు. ఇక నుంచి ఫిల్మ్ ఇండస్ట్రీలో మనకు అందరూ సమానమే. నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర మండలి ద్వారా వస్తేనే అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. ఇందులో ఎలాంటి తారతమ్యాలు లేవు. అందరూ మనకు సమానమే. ఇప్పటి వరకు ఎవరికి ఎలాంటి బేధాలు మేము చూపించలేదు. కాబట్టి ప్రభుత్వంతో అందరూ అలాగే బిహేవ్ చేస్తే బెటర్. టికెట్ల ధరల పెంపుపై కూడా పునరాలోచనలు చేస్తాం. ఎలా పడితే అలా పెంచకుండా ఒక నిర్దిష్ట స్థాయిలోనే ధరలు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తాం అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# స్కిజో పేనియా

## వ్యాది పై అవగాహన అవసరం

సాయి అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనేక భ్రమలు భ్రాంతుల్లో ఉంటున్నాడు, తనని ఎవరో చంపాలనుకుంటున్నారు, తనని ఎవరో ఫాలో అవుతున్నారని, తన భార్య మీద కూడా అనేక రకాల నిరూపించలేని అనుమానాలు ఇవన్నీ గమనించిన తన భార్య సాయిల్లో కనిపిస్తున్న లక్షణాలు, తన బిహేవియర్ ని అంచనా వేసి తనని ప్రాథమిక దశలోనే సైకియాట్రిస్ట్ దగ్గరికి తీసుకు వెళ్ళడం జరిగింది వ్యాధి లక్షణాలు, నిర్ధారణ తర్వాత శ్రీజోఫినియాగా గుర్తించి తగిన మందులతో పాటుగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రాథమిక దశలో చికిత్స ద్వారా త్వరగా క్యూర్ అవుతుంది. వ్యాధి తీవ్రతరం అయితే జీవితాంతం మందులు వాడాల్సిన అవసరం ఉంటుంది. స్కిజోపేనియా పై అవగాహన అనేది చాలా అవసరం ఎందుకంటే ఈ డిజార్డర్ వచ్చినట్లుగా కూడా ఆ పర్సన్ కి తెలియకపోవచ్చు, చెప్పిన వారు నమ్మరు.ప్రస్తుత ఈ ఆధునిక పోటీ ప్రపంచంలో మనిషి ఆలోచన, ప్రవర్తనలో, జీవనశైలిలో చాలా మార్పులు వస్తున్నాయి వీటితో పాటుగా గతంతో పోలిస్తే ఇప్పుడు మానసిక సమస్యలు కూడా తీవ్రతరం అవుతున్నాయి. డిప్రెషన్, సైకోసిస్, ఎక్సైట్మెంట్, ఓవర్ థింకింగ్ లాంటి వ్యాధులకు వయసుతో, జెండర్ తో సంబంధం లేకుండా అనేకమంది ఈ మానసిక వ్యాధుల బారిన పడుతున్నారు, అయితే ఈ మానసిక జబ్బులలో తీవ్రమైనది , భయంకరమైనది స్కిజోపెనియాగా చెప్పవచ్చు. మనోరోగ వైద్యుడు యూజింగ్ బ్యూ ల్లర్ 1900 లో, సైజోపెనియా అనే పదాన్ని ఉపయోగించారు. డబల్ హెచ్ WHO 1986 నుండి ప్రతి సంవత్సరం మే నెలలో 20 నుండి 27 వరకు వరల్డ్ వైడ్ స్కిజో తేనియ అవేర్నెస్ వీక్ గా నిర్వహించబడుతుంది అంటే ఈ డిజార్డర్ ఎంత ప్రమాదకరంగా పెరుగుతుందో మనకు అర్థమవుతుంది. కుటుంబంలో ఎవరికైనా ఈ డిజార్డర్ ఉంటే ఆ కుటుంబం సోషల్ గా ,ఎకనామికల్ గా ,ఎమోషనల్ గా చాలా నష్టపోతుంది.

## గణాంకాలు ఏం చెప్తున్నాయి:

ప్రపంచంలో దాదాపు 200 మిలియన్ల మంది అనేక మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు, స్కిజోపీనియాతో బాధపడుతున్న వ్యక్తులు ముందుగానే చనిపోయే అవకాశం 2 నుంచి3 రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలు చెబుతున్నాయి .డబల్ హెచ్ ఓ సర్వే ప్రకారం ప్రకారం వరల్డ్ వైడ్ సుమారుగా 24 మిలియన్ల మంది లేదా 300 లో ఒక్కరిని లేదా 0.32% ప్రభావితం చేస్తుంది పెద్దలలో అయితే ఈ రేటు 222 లో ఒక్కరిని0.45%. ఇది సాధారణ మానసిక జబ్బుల వలె సాధారణం కాదు, కౌమార దశలో 20 to 30సం"లో ప్రారంభమవుతుంది ,అయితే ఈ జబ్బు స్త్రీలలో కంటే పురుషులలో 1.5 రెట్లు ఎక్కువగా ఉంటుంది అని సర్వేలు చెబుతున్నాయి. 45% మంది డిప్రెసివ్, యాంగ్జైటీ, ఓవర్ థింకింగ్ లతో బాధపడుతున్నారు, 50 శాతం మంది స్కిజో పేనియా తో మెంటల్ హెల్త్ హాస్పిటల్స్ లో ఎక్కువ కాలం జీవిస్తున్నారు అంటే దీని తీవ్రత ఏ విధంగా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు

## స్కిజోపెనియా ఎందుకు వస్తుంది:

ఈ డిసార్డర్ ఇంట్లో ఒక్కరికి ఉంటే కుటుంబం అంతా చాలా డిస్టర్బ్ అవుతుంది. 1.జెనెటిక్, ఫ్యామిలీ, బయోలాజికల్ ఫ్యాక్టర్స్, 2. న్యూరో కెమికల్స్ అబ్నార్మాలిటీ వల్ల కూడా వస్తుంది, 3. మెదడులో ఉండే, డొపామైన, లాంటి గ్లూటాఎట్ , సెరటోనిన్ న్యూరో కెమికల్స్ ఇన్ బాలన్స్ వల్ల కూడా వస్తుంది అని పరిశోధనలు చెబుతున్నాయి. 4.విపరీతమైన మానసిక ఒత్తిడికి గురైనప్పుడు ,కుటుంబ సభ్యులు చనిపోవడం, ఎగ్జామ్స్ లో ఫెయిల్ అవ్వటం ,యాక్సిడెంట్స్, పేదరికం, ఆర్థిక ఇబ్బందులు ,ప్రమాదంలో జీవించడం ,మహిళలకు అయితే హార్మోన్స్ ఇన్ బ్యాలెన్స్ వల్ల, భార్యాభర్తల్లో విడాకులు కూడా కారణం కావచ్చు. 4.పోషకాహార లోపం ,మెదడు ఎదుగుదలను ప్రభావితం చేసే టాక్సిన్స్ వైరస్లకు గురి కావడం , గర్భంలో ఉన్నప్పుడు బ్రెయిన్ పెరుగుదల లేకపోవడం, 5.మాదకద్రవ్యాల వినియోగం, గంజాయి ,డ్రగ్స్ ,మద్యం వినియోగం వల్ల కూడా స్కిజోపీనియా రావడానికి కారణం. ఈ డిజార్డర్ తో బాధపడుతున్న వారు వాస్తవికతతో సంబంధాన్ని కోల్పోతారు ,ఇది రోజు వారి జీవితాన్ని చాలా కష్టతరం చేస్తుంది. ఈ డిజార్డర్ తో బాధపడుతున్న చాలామందికి తమకు ఇలాంటి మానసిక ఆరోగ్య పరిస్థితి ఉందని తెలియదు మరియు వారికి చికిత్స అవసరమని కూడా తెలియకపోవచ్చు చెప్పిన వారు నమ్మరు

## స్కిజోపీనియా లక్షణాలు :

ఈ లక్షణాలు వినడానికి, చూడడానికి కొంచెం వింతగా, నిర్లక్ష్యంగా ఉన్న ఇవి ఉన్నవారు చాలా ప్రమాదంలోకి నెట్టివేయబడుతుంటారు.

ఇవి ప్రధానంగా ఐదు రకాలు

1 భ్రమ(Delution)

2.భ్రాంతి(Helutinations)

3.అస్తవ్యస్తమైన ప్రవర్తన(cathtonic behavior)

4.ప్రతికూల లక్షణాలు(nagative Simtoms)

5. అస్తవ్యస్తమైన ప్రసంగం(Dis organization speech)

ఈ లక్షణాలు అన్నీ ప్రతి వ్యక్తిలో ఒకలా ఉండవు కాలక్రమమైన మారుతుంటాయి

## స్కిజోపీనియన్ ముందస్తు లక్షణాలు

డిప్రెషన్తో సమాజంతో సంబంధం లేకుండా ఉంటారు, శత్రుత్వం అనుమానం మరియు విమర్శలకు ఎక్కువగా స్పందిస్తుంటారు, వ్యక్తిగత పరిశుభ్రత ఉండదు బ్రష్ స్నానం డ్రెస్ సెన్స్ ,సేవింగ్, భావ రహితంగా చూస్తుంటారు, ఆనందం, బాధ ,సంతోషం, ఏడవడం కూడా వ్యక్తపరచలేరు, కొన్ని సందర్భాలలో సంబంధం లేకుండా ఏడుపు, నవ్వు ,అరుపులు, వికృతచేష్టలు చేస్తుంటారు, అతి నిద్ర లేదా నిద్రపోకపోవడం మతిమరుపు వేటిమీద ఏకాగ్రత ఉండకపోవటం, వింతగా మాట్లాడతారు ప్రతి దానిని అనుమాన కోణంలో ఉంటారు వేటిని నమ్మరు

## భ్రమ:

ఒక వ్యక్తి ఆ సంఘటన, విషయం నిజం కాదని స్పష్టంగా తెలిసిన మరియు ఆధారాలు ఉన్నా కూడా వాటిని నమ్మకుండా ఒక అసంబద్ధమైన నమ్మకాన్ని గట్టిగా నమ్ముతూ ఆ భ్రమా లోనే ,ఆ ఆలోచనలోనే ఉంటారు . స్కిజోపెనియా ఉన్న 90 శాతం మందిలో ఈ లక్షణం ఉంటుంది, అయితే వీరికి అశాస్త్రీ ఆలోచనలు, అర్థరహిత మాటలు ,విచిత్ర ఆలోచనలు ,ఊహించుకోవడం, కల్పితాలు మొదలైనవి కలిగి ఉంటారు. ఎవరు మాట్లాడుకున్న నా గురించే మాట్లాడుకుంటున్నారని అనుమానం ,నన్ను చంపడానికి ప్లాన్ చేస్తున్నారని ఎదుటివారిని గుచ్చి గుచ్చి అడగడం ,కెమెరాలు పెట్టి నన్ను అబ్జర్వ్ చేస్తున్నారని అనుమానం ,ఎవరో వచ్చి నన్ను నా ఫ్యామిలీని చంపుతారని ,జైలుకు తీసుకుపోతారని ఆలోచనలు, నాకు తెలియకుండా నా డబ్బులు తీసుకుపోతున్నారని ,నాకు పెట్టే అన్నంలో విషం పెట్టి చంపాలనుకుంటున్నారని ,భార్య భర్త మీద అనుమానం పెనుభూతంలా ఉంటుంది ,భర్త భార్య మీద నిజం లేకపోయినా నిరూపించాలని ప్రయత్నాలు, బలవంతాలు, చివరకు హత్యల వరకు వెళ్లడం, భ్రమలు వ్యక్తిని రోజు వారి పనులు చేయనీయకుండా చాలా బలంగా అడ్డుపడుతుంది. కోపం ,ఆవేశం కూడా ఉంటాయి, ఎప్పుడు ఎలా ఉంటారో తెలియదు దీనిలో మూడు రకాలు

## సూచన యొక్క భ్రమ:

అంటే టీవీలో ఉన్న వ్యక్తి నాకోసం ప్రత్యేక సందేశం పంపుతారు గొప్పతనం యొక్క భ్రమలు: నేనొక ప్రసిద్ధ వ్యక్తినని, గొప్పోడినని, నా దగ్గర అసాధారణ శక్తులు ఉన్నాయని భ్రమ పడుతుంటారు. నన్ను అందరూ గౌరవించాలని, పూజింపబడాలని కోరుకుంటారు, అనీయంత్రిత యొక్క భ్రమలు మీ ఆలోచనలు లేదా పనులు గ్రహాంతర శక్తులచే నియంత్రించబడుతున్నాయని బలంగా నమ్ముతారు, ఎవరో నా తలలో ఆలోచనలు కావాలని తెప్పిస్తున్నారని, ఎవరో నా ఆలోచనలు నియంత్రిస్తున్నారని, AI నా ఆలోచనలు కాపీ కొడుతుందని ఇలా రకరకాల భ్రమలు చెందుతారు భ్రాంతులు: ఇది ఒక విచిత్రమైన అనుభవం అంటే వాళ్లకు కొన్ని ఆకారాలు కనపడటం ,వింత శబ్దాలు వినపడడం జరుగుతుంది. అంటే లేనిది ఉన్నట్లుగా కనిపించడం, వినిపించడం ,చర్మం లో ఏదో పాకుతున్నట్లుగా, కొరుకుతున్నట్లుగా ,గిరినట్లుగా, తెలియటం వీటిని హెలినికేషన్స్ అంటారు. దీనిలో మూడు రకాలు ఉన్నాయి

## ఆడిటరీ హెలినికేషన్స్:

ఎవరో నా గురించి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు, విచిత్రమైన శబ్దాలు వినిపించడం వీటిని హేలిషన్స్ అంటారు. ఇవి అనుభవించే వ్యక్తికి కనిపిస్తాయి, వినిపిస్తాయి, కానీ చూసే వ్యక్తులకు ఇది చాలా విచిత్రంగా ఉంటుంది. విజువల్ హెలిషన్స్: దీనిలో ఎవరో నాకోసం వస్తున్నారు ఏవో ఇమేజెస్ కనిపించడం అదిగో అక్కడే ఉన్నారు ఎవరో నన్ను పిలుస్తున్నారు అని వెళ్లడం, పోలీసులు అరెస్టు చేసి జైల్లో వేస్తారని పారిపోవడం లేదా లాక్ పెట్టుకోవడం వీటినే ప్రత్యేక విజువల్ హెలిషన్స్ అంటారు. వీటితో పాటుగా జంతువులు పాములు వింత ఆకారాలు కూడా కనిపిస్తూ ఉంటాయి, టొర్టైల్ హెలిశన్స్:: స్పర్శ సంబంధిత అంటే పాములు మనుషులు తడుతున్నట్లు ఏవో శరీరంపై లోపల పాకుతున్నట్లుగా వీటిని టెర్టైల్ ఎలుషన్స్ అంటారు. నెగిటివ్ సింటమ్స్: ముభావంగా ఉండడం ,ఎవరితో కలవకపోవడం ,ఎమోషన్స్ పెద్దగా చూపించలేరు, ప్రేమ, జాలి ,దయ, ఆప్యాయత ఉన్న అవి అవతలివారికి చూపించలేక పోవటం ,తమను తాము నిర్లక్ష్యం చేసుకుంటారు. నా లైఫ్ ఎందుకు ఇలా అయ్యింది ,నా జీవితం ఇంతే, వీరిలో సూసైడ్ టెండెన్సీ ఎక్కువగా ఉంటుంది. దీనిలో వారికి వారు ఎక్కువ harm చేసుకుంటారూ. వీరికి ఎందుకు, ఏమిటి ,ఎలా, అనేది ఏమీ ఉండదు.

## కాంగినేటివ్ సింటమ్స్:

ఈ లక్షణాలు ఉన్న వ్యక్తి బయటకు వెళ్లి పనిచేయడానికి ఇష్టపడరు అంటే ప్లాన్ చేసుకోవడంలో నిర్లక్ష్యము ,ఆర్గనైజ్ చేయడంలో వెనుకబాటుతనం, టైం మేనేజ్మెంట్ తెలియదు, అవతలివారు చెబుతున్న దాన్ని అర్థం చేసుకోలేకపోవడం, పద్ధతిగా మాట్లాడలేకపోవడం, ఇవన్నీ అంటే ఒక పని చేయడానికి కావలసిన మినిమం స్కిల్స్ లేకపోవడం వలన, వారితో వారే మాట్లాడుకుంటారు, సంఘర్షణ పడుతుంటారు. క్రమ రహిత ప్రసంగం (Disorganition Disspeecch) సరైన ఆలోచనతో సక్రమంగా ఉండలేరు, ఏకాగ్రతగా ఉండటంలో ఇబ్బంది కలిగిస్తుంది, మాట్లాడే విధానంలో మార్పు కనిపిస్తుంటుంది ,అడిగిన ప్రశ్నలకు సంబంధంలేని సమాధానాలు చెబుతుంటారు, అశాస్త్రీయమైన విషయాలు మాట్లాడుతుంటారు, మాట్లాడేటప్పుడు విషయానికి సంబంధంలేని అనవసరమైన విషయాలు బాగా మాట్లాడుతుంటారు. .ఆవ్యవస్థీకృత ప్రవర్తన(cath-tonic behavior) రోజు వారి పనుల్లో తగ్గుదల కనిపిస్తుంది ఊహించలేని మరియు అనవసరమైన వాటికి ఎక్కువగా ప్రతిస్పందిస్తుంటారు ప్రవర్తనలో రకరకాల మరియు వింతైన మార్పు లు కనిపిస్తుంటాయి కొన్ని ఆలోచనలు నియంత్రించుకోలేకపోవటం ఫాస్ట్ గా నడవడం, ఒక దగ్గర ఉండలేరు ,నిల్చోలేరు ,ఊర్లు తిరగడం, ఒక ప్లేస్ లో ఉండలేరు.

## ప్రతికూల లక్షణాలు: nagative symptoms

ఈ లక్షణాలు గలవారు సాధారణ వ్యక్తుల వలె ఉండరు, వీరికి ఆశక్తి, ఉత్సాహము, హ్యాపీగా ఉండదు. స్వీయ రక్షణ ఉండదు, జీవితం మీద ఆశ ఉండదు, పరిసరాలపై అవగాహన ఉండదు ,అధైర్యంగా ఉండడం, సమాజం నుండి తనకి తానే దూరం అవుతుంటాడు, వీరు ఎక్కువగా తినడం లేదా తినకపోవడం చేస్తుంటారు, ఎక్కువగా పడుకోవడం లేదా పడుకోకపోవడం, బాగా ఆలోచిస్తూ ఉంటారు.

## verbal and social agression:

వీరు కొట్టడం, తిట్టడం, అనుమానం, చంపడానికి ప్రయత్నించడం, అరవడం, విపరీతంగా కోపం ఈ లక్షణాలతో ఎక్కువగా కనిపిస్తారు. Memory: కాన్సన్ట్రేషన్ ఉండదు, అర్థం చేసుకునే ఓపిక ఉండదు, మనం చెప్పేది వినరు, చేసే పని ఎఫెక్టివ్ గా చేయలేరు, మెమరీ కూడా లాస్ అవుతుంది, వీరు ఎవరిని నమ్మరు. ఈ లక్షణాలు చేసిన వెంటనే కుటుంబ సభ్యులు స్నేహితులు శ్రేయోభిలాషులు క్షుద్ర పూజలు దయ్యం వదిలించేవారు, జాతకాలు చెప్పే వాళ్ళ దగ్గరికి కాకుండా, సరైన కౌన్సిలింగ్ మరియు మానసిక వైద్యుల దగ్గరికి తీసుకెళ్లి పరిష్కారం చేసుకోవాలి. జాన్ మార్టిన్నాష్ గణిత శాస్త్రజ్ఞుడు నోబెల్ బహుమతి గ్రహీత, ది గ్రేట్ గాడ్స్ బై రచయిత జల్డా ఫిట్జ్ గేరాల్డ్, బవేరియా కు చెందిన బట్టో రాజు, ప్రముఖ గాయకుడు గాడ్ ఓల్నీ నోస్,,ఆల్బర్ట్ ఐన్స్టీన్ కొడుకు, బర్నాడ్ రసూల్ కుమారుడు, పర్వీన్ బీబీ ప్రపంచంలోనే అత్యంత అందమైన మహిళలలో ఒకరు ,వీరంతా కూడా స్కిజోఫెనియా బారినపడి చికిత్స, కౌన్సిలింగ్ ద్వారా బయటపడిన వారే.




## చికిత్స పద్ధతులు:

ఫ్యామిలీ థెరపీ, గ్రూప్ థెరపీ,
యాంటీ సైకోటిక్స్, థెరపీ
సోషల్ స్కిల్ ట్రైనింగ్
ఒకేషనల్ రిహాబిలేషన్
ECTఎలక్ట్రో కన్వల్సీవ్ థెరపీ DSM-4
ఫిసికల్ థెరపీ
సైకోథెరపీ
CBT కాంగినేటివ్ బిహేవియర్ థెరపీ CT
కంప్యూటేడ్ టోమోగ్రఫీ, MRI సైక్లోజికల్ డిజార్డర్స్

మనకు వచ్చాయని మనం గుర్తించిన, ఎదుటివారు చెప్పిన మొదటి దశలోనే లక్షణాలను గుర్తించి సరైన కౌన్సిలింగ్, ట్రీట్మెంట్ తీసుకోవాలి. లేకుంటే ఇవి రోజు రోజుకి పెరిగి పెద్ద మహమ్మారిలా తయారవి జీవితాన్ని నాశనం చేస్తుంది. స్కిజోఫీనియా కౌన్సిలింగ్ మరియు చికిత్స ద్వారా 25% మంది బయటపడ్డారు, ఇది ఎప్పటికీ నయం కానీ జబ్బు అనే ఆలోచన నుండి బయటపడి సరైన ట్రీట్మెంట్ మరియు కౌన్సిలింగ్ ద్వారా జీవితాంతం హ్యాపీగా ఉండవచ్చు



కే .లక్ష్మి సైకాలజిస్ట్